


# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

శనివారం, అక్టోబర్ 7, 2023 పేజీలు :


### ఆదర్శ గ్రామాలుగా

# తెలంగాణ పల్లెలు

- అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ

వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్

**హసన్‌పర్తి, అక్టోబర్ 6, మనం న్యూస్ :** తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత ఆదర్శ గ్రామాలుగా తెలంగాణలోని పల్లెలు నిలిచాయని అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ అన్నారు. శుక్రవారం హసన్ పర్తి మండలంలోని అనంతసాగర్, మడిపల్లి గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసి సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా సమీకృత అభివృద్ధి, సబ్బండ వర్గాల సంక్షేమమె లక్ష్యంగా అభివృద్ధి సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ ముందుకు పోతున్నామని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రతి ఆడబిడ్డ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వ కానుకగా ప్రతి ఆడబిడ్డకు చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మడిపల్లి, అనంతసాగర్ గ్రామాలలో చేపట్టిన 12 కోట్ల 70 లక్షల వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆరూరి రమేష్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఆడపడుచులకు స్పోర్ట్స్ కిట్టు, బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు వాటర్ బాటిల్, టిఫిన్ బాక్స్, బ్యాగులు పంపిణీ చేశారు

### సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా

# సిఎం కేసీఆర్ పరిపాలన



-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**వరంగల్ రూరల్, అక్టోబర్ 6, మనం న్యూస్ :** సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా సిఎం కేసీఆర్ పరిపాలన కొనసాగుతున్నదని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం దామెర మండల కేంద్రంలో రూ 2 కోట్ల 13 లక్షలతో నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయం, రూ 20 లక్షలతో మహిళ భవనాన్ని ప్రారంభం చేశారు.

**పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ ...**

మార్చి నెలలో కురిసిన అకాల భారీ వర్షాలకు పంట నష్టపోయిన 1583 మంది రైతులకు గాను రూ 1 కోటి 36 లక్షలకు పైగా విలువచేసే నష్టపరిహారం చెక్కులు స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పంపిణీ చేశారు. రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఏనాడూ గతంలో పరిపాలించిన ప్రభుత్వాలు రైతులకు నష్టపరిహారం చెక్కులు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. రైతు పక్షపాతి,రైతుల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు. అందుకే గత ప్రభుత్వాలు వ్యవసాయం దండగ అంటే, రైతులకు అండగా నిలిచి వ్యవసాయం పండుగల నిర్వహించేలా చేసిన ఘనత సిఎం కేసీఆర్ దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, గ్రామస్తులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.




### వరంగల్ తూర్పులో గెలిచేది నిలిచేది

# నన్నపునేని నరేందర్



నన్నపునేని నరేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించండి

వరంగల్ తూర్పు ప్రజల ఆశీర్వాదంతో నరేందర్ మరోమారు ఎమ్మెల్యేగా గెలుపొందుతారు

వరంగల్ తూర్పు సంక్షేమ సభలో మంత్రి కేటీఆర్

**వరంగల్, అక్టోబర్ 6, మనం బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారం వరంగల్, హన్మకొండ, కాజీపేట పట్టణాలలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా వరంగల్ లో జరిగిన సంక్షేమ సభ లో మాట్లాడుతూ ఈ ఒక్కే ఒక్కరోజు 15072 మందికి సంక్షేమ పథకాలు

-మిగతా 8లో



# క్వాడ్రంట్ సాఫ్ట్‌వేర్ కంపెనీని ప్రారంభించిన మంత్రి కేటీఆర్





**మడికొండ, అక్టోబర్ 6, మనం న్యూస్ :** మడికొండ ఐటీ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన క్వాడ్రంట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, ఐటీ పురపాలక శాఖ మంత్రి వర్యులు కేటీఆర్, సత్యవతి రాథోడ్ తో కలిసి మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రారంభించినారు.














## శిథిలావస్థలో అంగన్వాడి కేంద్రం

**-చిన్నపిల్లల, బాలింతల ప్రాణాలతో చెలగాటమా ?**
**-తక్షణమే నూతన అంగన్వాడి భవనాన్ని నిర్మించాలి.**
**-మాజీ సైనికుడు చింతకింది శివకృష్ణ, సిపిఎం నాయకులు పరికి మధుకర్**

**చెన్నారావుపేట, అక్టోబర్ 6, మనం న్యూస్ :** చిన్నపిల్లల, బాలింతల ప్రాణాలతో చెలగాటమా ? అని మాజీ సైనికులు చింతకింది శివకృష్ణ, సిపిఎం మండల నాయకులు పరికి మధుకర్ అన్నారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో అంగన్వాడి భవనాన్ని పరిశీలించి, బాలింతలతో వారు మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడి భవనం పూర్తిగా శిథిలావస్తలో ఉందని చిన్నపిల్లలు, బాలింత తల్లులు అంగనవాడి కేంద్రానికి రావాలంటేనే భయపడుతున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధులకు ఇలాంటి సమస్యలు కనబడవా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే నూతన భవనాన్ని నిర్మించడం కోసం చర్యలు చేపట్టాలని వారు అన్నారు. లేని యెడల ప్రజలను ఏకం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి స్వామి, అనుమాండ్ల రాజు, బాలింత మహిళలు తదితరులు ఉన్నారు.

## సెల్ఫీ విత్ స్కీమ్స్




**వరంగల్, అక్టోబర్ 6, మనం న్యూస్ :** వరంగల్ తూర్పులో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సారథ్యంలో 15000 వేల మందికి ఏకకాలంలో అందించనున్న కేసీఆర్ సంక్షేమ పథకాల ఫోటో గ్యాలరీలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సెల్ఫీ దిగారు. ప్రజల ఫోటో గ్యాలరీలో ఫోటో దిగడానికి సైతం సౌకర్యవంతంగా ఉండే విధంగా స్టేజ్ ఏర్పాటు చేయడం జరిగింది.

## ఎన్‌హెచ్‌ఆర్‌సి వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా గారే జయరాజ్



**పర్వతగిరి, అక్టోబర్ 6, మనం న్యూస్ :** నేషనల్ హ్యూమన్ రైట్స్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) కమిటీ వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీ గా గారే జయరాజ్ ను నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్, నేషనల్ జనరల్ సెక్రెటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా మొగుళ్ళ భద్రయ్య తెలిపారు. ఈ మేరకు వరంగల్ లో జరిగిన ఎన్‌హెచ్‌ఆర్‌సి సమావేశం లో ఈ నియామక పత్రాన్ని జయరాజ్ కు అందజేశారు. పర్వతగిరి మండల ఇంచార్జిగా కమిటి లో చురుకైన పాత్ర పోషిస్తున్నందుకు గాను జిల్లా జాయింట్ సెక్రటరీగా నియమించడం జరిగిందని మొగుల్ల భద్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా గారే జయరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పినందుకు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ కమిటీ నియమ నిబంధనల మేరకు పనిచేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు మాంచలక్క భాస్కర్, లక్ష్మి వరంగల్ జిల్లా నాయకులు బానొత్ జవహర్‌లాల్, మురళికృష్ణ, కోమట్ల శ్రీను, హ్యూమన్ రైట్స్ కమిటీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# అమ్మ జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మని ఇచ్చారు

**-బ్రెయిన్ ట్యూమర్ తొలగింపులో కొత్త అధ్యాయం**
**-నావిగేషన్ న్యూరో మోనిటరింగ్ ద్వారా ట్యూమర్ తొలగింపు**
**-జనగామ వాసికి యశోద ఆసుపత్రి డాక్టర్లు అరుదైన శస్త్ర చికిత్స**
**-న్యూరో సర్జన్ డాక్టర్ ఎస్ కిరణ్**




**జనగామ, అక్టోబర్ 6, మనం ప్రతినిధి :** గత కొన్ని రోజులుగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న జనగామ జిల్లా వాసుకి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి చెందిన డాక్టర్ల బృందం అరుదైన శాస్త్ర చికిత్స చేసి ఆ వ్యక్తికి పునర్జన్మను ఇచ్చారు. బ్రెయిన్ ట్యూమర్ శస్త్ర చికిత్సలో భాగంగా సరికొత్త న్యూరో నావిగేషన్, న్యూరో మానిటరింగ్ అనే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నావిగేట్ చేస్తూ ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ సహాయంతో క్లిష్టమైన నాడీ నిర్మాణాల వ్యవస్థ దెబ్బతినకుండా ట్యూమర్ ను పూర్తిగా తొలగించామని సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ కిరణ్ తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్లో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి డాక్టర్ల బృందం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కిరణ్ కుమార్ పూర్తి వివరాలు వెల్లడించారు. జనగామ జిల్లా కేంద్రానికి చెందిన బండ మహేష్ కు గత కొద్దిరోజుల క్రితం ఫిట్స్ రావడంతో వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా ఆస్పత్రి యాజమాన్యం చికిత్సలు చేసి బ్రెయిన్ లో అత్యంత ప్రమాదకరమైన ట్యూమర్ ఉందంటూ డాక్టర్లు తెలపడంతో వెంటనే హైదరాబాద్ లోని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి తరలించారు. యశోద ఆసుపత్రి డాక్టర్ల బృందం మహేష్ ను మరోసారి స్కానింగ్ చేసి బ్రెయిన్ కాండం వరకు ట్యూమర్ వ్యాపించి ఉందని నిర్ధారించుకున్నారు. దీంతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ ఎస్ కిరణ్, న్యూరో అనస్తీసియా డాక్టర్ విశ్వనాథ్ వైద్య బృందం మహేష్ తలలో ఉన్న బ్రెయిన్ ట్యూమర్ ను తొలగించేందుకు జిపిఎస్ తో పోల్చబడినటువంటి నావిగేషన్ న్యూరో మానిటరింగ్ అనే సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ నాడి నిర్మాణాల వ్యవస్థ దెబ్బ తినకుండా విజయవంతంగా ట్యూమర్ ని తొలగించామని ప్రస్తుతం పేషెంట్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ విజయవంతమైన ఫలితం కోసం ఆధునిక విధానాలను ఉపయోగించి మహేష్ శస్త్ర చికిత్సలో రిస్కులు తగ్గించామని మొత్తం విధానాలను సమగ్ర పరచడంలో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి ఆధునిక సౌకర్యాలు రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ సీనియర్ మేనేజర్ వెంకటాద్రి, అసిస్టెంట్ మేనేజర్ నరేష్ పాల్గొన్నారు

# మండల అభివృద్ధిపై చెన్నారావుపేట నడిబొడ్డున చర్చకు సిద్ధం

**-శంకుస్థాపనలు కాదు..పూర్తి చేసి చూపిస్తాం**
**-పని చేసే నాయకుడు ఎవరో..మాటలు చెప్పే నాయకుడెవరో ప్రజలకు తెలుసు..**
**-సబ్జెక్ట్ మీద మాట్లాడడం చేతకాక..ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు**



**చెన్నారావుపేట, అక్టోబర్ 6, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల అభివృద్ధి విషయంలో మండల కేంద్ర నడిబొడ్డున చర్చకు సిద్ధమని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి కాంగ్రేస్ నాయకులకు సవాల్ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం జరిగిన కాంగ్రేస్ పార్టీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దొంతి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత అయిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేశారని వాటిని ఖండిస్తున్నామని అన్నారు. ఎన్నికలు వస్తున్నందునే ఎమ్మెల్యే కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేస్తున్నారని మాట్లాడడం తగదని ఎమ్మెల్యే గా గెలిచినప్పడి నుండి ఈ మండల అభివృద్ధికి ఎమ్మెల్యే విశేషంగా కృషి చేశారని, మండలంలోని అన్ని గ్రామాల్లో లింక్ రోడ్లు, మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులు, బిటి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యేదేనని అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రం నుండి ఖానాపురం మండలానికి వెళ్లే దారిలో ఈ ప్రాంత రైతుల, ప్రజల కోరిక అయిన మున్నేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు తీసుకొచ్చి రైతులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారని దానిని కూడా మీరు వక్రీకరిస్తున్నారంటే మీ రాజకీయ పరిజ్ఞానమేంటో ప్రజలకు అర్థం అవుతుందని అన్నారు. మీలాగా మాటిచ్చి తప్పించుకునే మనసత్వం మా నాయకుడికి లేదని ఇచ్చిన మాట ఎన్ని కష్టాలైనా నెరవేర్చే నేత మా నాయకుడికి సొంతం అని, శంఖుస్థాపనలకే పరిమితం కాదని పనులు పూర్తి చేసి చూపిస్తామని అన్నారు. ఎన్నికల్లో ఓడిపోయి నాలుగేళ్లు ప్రజలకు దూరంగా ఉన్న మీరు ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో పాదయాత్రల పేరుతో ప్రజల దగ్గరకు వచ్చి మీరు ఏం చేశారో చెప్పి రాబోయే రోజుల్లో ఏం చేస్తారో చెప్పాలని కానీ మా నాయకుడి పట్ల ఇష్టానుసారంగా మాట్లాడడం తగదని, ప్రజాస్వామ్య దేశంలో పద్దతిగా మాట్లాడే నాయకులను ప్రజలు గౌరవిస్తారని మాజీ ఎమ్మెల్యే తెలుసుకోవాలని, సబ్జెక్ట్ మీద మాట్లాడలేక మాజీ ఎమ్మెల్యే దూషిస్తూ మాట్లాడుతున్నారని, పని చేసే నాయకుడేవరో. మాటలు చెప్పేవారెవరో మండల ప్రజలకు పూర్తిగా తెలుసునని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ మండలం నుండి పెద్దికి ఎవరూ ఊహించని మెజార్టీ మండల ప్రజలు అందివ్వబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జెడ్పి కో-ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జెడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, యువ నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి, ఎంపిటిసి లు దారావతు శ్రీను, గుండాల మహేందర్, గట్ల కృష్ణయ్య పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో కళాకారుల ప్రదర్శన

**వరంగల్ కల్చరల్, అక్టోబర్ 6, మనం న్యూస్ :** వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లిలో తెలంగాణ సాంస్కృతిక సారధి టీం లీడర్ గొలుసుల రంజిత్ ఆధ్వర్యంలో కళాకారుల ప్రదర్శన అత్యంత వైభవంగా జరిగింది ప్రభుత్వ పథకాలను వివరిస్తూ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ ఆటల పాటలతో



గ్రామ ప్రజలను ఆనందపరిచారు గ్రామంలో ఉన్నటువంటి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకొని ఓటరు ఐడి కార్డులను పొందవలసిందిగా వారు తెలిపారు ఓటు హక్కును తప్పనిసరిగా అందరూ వినియోగించుకోవాలని తమ పాటలు రూపంలో ప్రజలకు విన్నవించారు గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను ఎప్పటికప్పుడుగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలిపారు. టీం లీడర్ గొలుసుల రంజిత్, బరిగల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఒక్క డబల్ బెడ్రూమ్ ఇవ్వని అసమర్థ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్

**-ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కు ఎందుకింత భయం**

**-ఒక మంత్రి కేటిఆర్ వస్తున్నాడు అంటే ఇంత నిర్బంధమా ?**

**-ఇది ప్రజాస్వామ్యమా ? రాజరికపు పాలనా అనుకుంటున్నారా ?**

**-నాయిని రాజేందర్ రెడ్డి**



**హన్మకొండ, అక్టోబర్ 6, మనం న్యూస్ :** నియోజకవర్గంలో ఒక్క ఇల్లు ఇవ్వని అసమర్ధ ఎమ్మెల్యే ఎవరైనా రాష్ట్రంలో ఉన్నాడంటే అది కేవలం వినయ్ భాస్కర్ మొదటి వరసలో ఉంటాడని నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. పత్రికలకు ఇచ్చిన ప్రకటనలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి అసమర్ధ ఎమ్మెల్యే గతంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఎన్నికలు రాబోతున్న తరణంలో ఇప్పుడు ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కేటిఆర్ ను పిలిచి కొత్త హామీలతో శంఖుస్థాపనల పేరుతో మరొక సారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాడు ఇలాంటి మోసపూరిత నాయకుల మాటలు నమ్మవద్దని, అధికారం కోసం వీరు ఎంతకైనా తెగిస్తారని, తొమ్మిదిన్నర సంవత్సరాలల్లో చేయనిది ఎప్పుడు ఏం చేస్తారో ప్రజలు, విద్యావంతులు, మేధావులు గమనించాలని నాయిని రాజేందర్ రెడ్డి పత్రికా విలేఖరులకు ఒక ప్రకటనలో తెలిపారు.

## నూతన భవనం ప్రారంభోత్సవం



**వరంగల్, అక్టోబర్ 6, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతనంగా నిర్మించిన భరోసా నూతన భవనాన్ని రాష్ట్ర ఐటీ శాఖమాత్యులు కేటీఆర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, సిపి, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో 253 వ రోజు అన్నదానం



**వరంగల్ పోచమ్మ మైదాన్, అక్టోబర్ 6, మనం న్యూస్ :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హైదరాబాదు కు చెందిన తాడేపల్లి వీరబ్రహ్మం పుట్టినరోజు సందర్భంగా భార్య తాడేపల్లి శ్రావణి, కుమార్తె తాడేపల్లి ప్రవలిక, కుమారుడు తాడేపల్లి మహేందర్ సహకారంతో వరంగల్ ఆటోనగర్ లో ఉన్న లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్లో ఉన్న చిన్నారులకు 253 వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, జ్యోతి, భావన, సృజన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ పాల్గన్నారు.

# నారా చంద్రబాబు నాయుడుని వెంటనే విడుదల చేయాలి

**-ఆదివాసి సీనియర్ రాష్ట్ర నేత పూనెం సాయి దొర డిమాండ్**



**వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 6, మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ వెంటనే బెయిల్ పై విడుదల చేయాలని శుక్రవారం నాడు ఆయన పత్రిక ముఖంగా తెలియజేశారు. పూనేం సాయి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పని చేసిన సమయంలో ఆదివాసులకు షెడ్యూల్ ఏరియాలో అడవిని నీటిని భూమిని నమ్ముకుని బ్రతుకుతున్నారని, ఆదివాసుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ రోజుల్లో జీఓ 275 అమలు చేసి షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీలే టీచర్లు, అంగన్వాడి టీచర్లుగా, విఆర్ఓ, ఏఎన్ఎం గా నియమించిన ఘనత తెలుగుదేశం పార్టీకే ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో జన్మభూమి కార్యక్రమాలు ఎంతో గణనీయంగా చేశారని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో 275 జీఓ ప్రకారంగా దాని అనుసరించుకొని 3 జీఓ తీసుకొచ్చారని గుర్తు చేశారు. రాజకీయంగా చంద్రబాబు నాయుడు ఎదురుకొలేక ఎలా అక్రమ కేసుల్లో ఇరికించరని ఎదుగుదల మరువలేక మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టు చేస్తారని, చీఫ్ మినిస్టర్ ని అరెస్ట్ చేయాలంటే ముందస్తు నోటీసులు పంపించాలని ఆయన అన్నారు. స్వర్గీయులు నందమూరి తారక రామారావు దయవల్ల ఆదివాసీలకు ఉమ్మడి రాష్ట్రంలో టీచర్ పోస్టులు. అంగన్వాడి ఏఎన్ఎం అన్ని పోస్టు ఆదివాసులకే వచ్చాయని మరోసారి ఆయన గుర్తు చేశారు.

## చర్చి నిర్మాణానికి రూపాయలు లక్ష విరాళం



**నర్మెట్ట, అక్టోబర్ 6, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చి రెండవ అంతస్తు నిర్మాణానికి గాను ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అందించిన లక్ష రూపాయల విరాళాన్ని ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి శుక్రవారం పాస్టర్ దేవదానం కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అభివృద్ధిని చేపడుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి గౌస్, నర్మెట్ట సర్పంచి ఆమెడపు కమలాకర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, నాయకుడు గడపురం శశి తదితరులు పాల్గొన్నారు

## రానున్నది డబుల్ ఇంజన్ సర్కార్



**నర్మెట్ట, అక్టోబర్ 6, మనం న్యూస్ :** కేంద్ర, రాష్ట్రాలలో రానున్నది డబలు ఇంజన్ బిజెపి సర్కారని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల ఊబిలో ముంచిందని దోచుకు తినడంలో కాంగ్రెస్ ముందు నిలిచి అభివృద్ధిని మరిచిందని రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్క పౌరుడు బిజెపికి ఓటేసి మోడీ అభివృద్ధిని సాటాలని అన్నారు. ఉపాధ్యక్షులుగా కొన్నే రాజు, ధరావత్ వినోద్ కుమార్, రాజబోయిన జహంగీర్, చెవుల రాజు, మండల కార్యదర్శిగా కొర్ర నరేష్, కాసర్ల సంతోష్, మెడబోయిన మధు, మెతుకు సిద్ధులు, రామగుండం యాదగిరి, బానోతు నరసింహ, కోశాధికారిగా గడ్డం రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ గా కళ్యాణం మోహన్, భాష, దళిత మోర్చా మండల అధ్యక్షులుగా బిచ్చల కొమురెల్లి, బూత్ అధ్యక్షులుగా భూక్య శ్రీనివాస నాయక్, భావనల సుధాకర్, మేడబోయిన ఆంజనేయులు ఎన్నికైనారు.

## మంత్రి కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్, అక్టోబర్ 6, మనం న్యూస్ :** హనుమకొండ, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపన, ప్రారంభోత్సవాల సందర్భంగా విచ్చేసిన మంత్రి కేటీఆర్ ని హన్మకండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కలిసి ఘన స్వాగతం పలికారు.

## భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ గటిక సుష్మ మహేష్



**పర్వతగిరి, అక్టోబర్ 6, మనం న్యూస్ :** మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమంలో సర్పంచ్ గటిక సుష్మ మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గృహలక్ష్మి పథకంలో మంజూరైన లబ్ధిదారులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు ముగ్గులు పోస్తున్నట్లు తెలిపారు.గృహలక్ష్మి నిరంతర ప్రక్రియ అని, పేదల సొంతింటి కళను నెరవేర్చేందుకు సీఎం కేసిఆర్ కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు. కార్యక్రమంలో గ్రామ ఇంచార్జి పట్టాపూరం ఎకాంతం, ఉప సర్పంచ్ దేవేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు తషంశెట్టి రఘు, యంపిటి సిలు కాట్రోజు మౌనిక రాజు, సుభాషిణి వాసు, కార్యదర్శి జీడి ప్రసాద్, వార్డ్ సభ్యులు జీడి గట్టయ్య, మాదురి రాజు, నాయకులు బొమ్మెర రాజు, దబ్బెట నాగరాజు, లబ్ధిదారులు యాట సాంబరాజు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల కేటాయింపు

# సర్క్యులర్ కాపీని అందజేసిన మంత్రి కేటీఆర్



**వరంగల్, అక్టోబర్ 6, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ పరిధిలో ప్రభుత్వం నుండి వర్కింగ్ జర్నలిస్టులకు అందించాల్సిన ఇళ్ల స్థలాల కేటాయింపు సర్క్యులర్ కాపీని సిక్స్ మెన్ కమిటీకి మంత్రి కేటీఆర్ శుక్రవారం అందజేశారు. హౌజింగ్ సొసైటీల్లో సభ్యత్వం లేని నగర పరిధిలోని అర్హతగల వర్కింగ్ జర్నలిస్టులకు సొంతింటి స్థలం అందించేందుకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ జర్నలిస్టుల యూనియన్ల నేతల భాగస్వామ్యంతో ఏర్పడ్డ సిక్స్ మెన్ కమిటీ, చేస్తున్న పనిని ఆయన అభినందించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు అందించేందుకు ధృడ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర మంత్రి కేటీఆర్ తెలిపారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్? క్లబ్ ఆధ్వర్యంలో రెండు సొసైటీలలో లేని అర్హులైన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం హసన్‌పర్తి మండలం మడిపల్లి లో కేటాయించిన 13 ఎకరాల స్థలానికి సంబంధించి సర్క్యులర్ కాపీని సిక్స్ మెన్ కమిటీ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ కు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్ లెనిన్, కో కన్వీనర్ బొక్క దయాసాగర్, సభ్యులు గడ్డం రాజిరెడ్డి, మస్కపురి సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎంఎల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ లను కొంతకాలంగా ఇళ్ల స్థలాలు అందించాల్సిందిగా సిక్స్ మెన్ కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. శుక్రవారం మంత్రి కేటీఆర్ తో భూ కేటాయింపు ఉత్తర్వులు తీసుకోవటం వల్ల ఎంతోకాలంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న చిరకాలకోరిక త్వరలో నెరవేరబోతోందని కమిటీ హర్షం వ్యక్తం చేసింది. త్వరలోనే సర్క్యులర్ పై వెంటనే జీఓ విడుదల చేయాలని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ను సిక్స్ మెన్ కమిటీ విజ్ఞప్తి చేసింది. వారి విజ్ఞప్తికి మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారు. సీసీఎస్ఏ తో మాట్లాడతానని చెప్పారు. భూమి ఇప్పించేందుకు కృషిచేసిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, పెద్దమనసుతో తన నియోజకవర్గ పరిధిలోని స్థలం అందించిన వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కు సిక్స్ మెన్ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, రెవెన్యూ అధికారులకు, ఇందుకోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. భూకేటాయింపునకు సంబంధించిన విషయంపై అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు స్థలాలు అందించే ఏర్పాట్లపై త్వరలోనే సిక్స్ మెన్ కమిటీ తదుపరి కార్యాచరణ ప్రకటిస్తుందని సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్ లెనిన్ ప్రకటించారు.

# భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఐటీ మినిస్టర్





**వరంగల్, అక్టోబర్ 6, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో నూతనంగా నిర్మించిన మహిళల, బాలల సహాయ భరోసా సెంటర్ ను ఐటీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారం ప్రారంభించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో లైంగిక దాడులకు గురైన మహిళలు, బాల బాలికలకు పూర్తి సహకారాన్ని అందించెందుకు తెలంగాణ ఉమేన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో జెమిని సంస్థ సహకారంతో వరంగల్ రంగంపేట ప్రాంతంలో నూతనంగా భరోసా భవనాన్ని నిర్మించడం జరిగింది. నూతనంగా నిర్మించిన ఈ భవనాన్ని ఐటీ శాఖ మంత్రి, స్థానిక మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, అడిషనల్ డిజిపి శిఖ గోయల్, వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథంటో కలిసి శిలా ఫలాకాన్ని ఆవిష్కరించగా, అడిషనల్ డిజిపి శిఖ గోయల్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా భరోసా కేంద్రం పనితీరును అడిషనల్ డిజిపి ఐటీ శాఖ మాత్యులకు వివరించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా భరోసా కేంద్రం ద్వారా ఎంత మంది లైంగిక దాడులకు గురైన బాధితులకు అందించందం జరిగింది, అలాగే ఇప్పటి వరకు ఎంత మంది భాదితులకు ప్రభుత్వం నుండి నష్ట పరిహారంను అండీంచబడిందని వివరించారు. ఈ సందర్భంగా ఐటీ మినిస్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, ఇందులో భాగంగా విమెన్ సేఫ్టీ విభాగం ద్వారా భరోసా, షీ టీం విభాగాలను ఏర్పాటు చేసి మహిళలు పూర్తి స్థాయిలో భద్రత కల్పించబడుతోందని ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అధునిక స్థాయిలో భరోసా కేంద్రం భవనంను నిర్మించబడిందని, రానున్న రోజుల్లో ప్రతి జిల్లాలో భరోసా కేంద్రలను ఏర్పాటు చేయబడుతుందని ఐటీ శాఖ మాత్యులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాక్, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ పాషా, క్రైమ్ డిసిపి దాసరి మురలీధర్, ఏసిపి మల్లయ్య, ఇన్స్పెక్టర్లు సువర్ణ తోపాటు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.





## మంత్రి కేటీఆర్‌ను కలిసిన జడ్పిటీసీ గుడి వంశీ



**లింగాల ఘనపురం, అక్టోబర్ 6, మనం న్యూస్ :** వరంగల్ పట్టణంలో శుక్రవారం పలు అభివృద్ధి పనుల, శంఖుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమాల పర్యటనలో భాగంగా రాష్ట్ర నాయకులు కేశవరావు ఇంటి దగ్గర ఐటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ను రాష్ట్ర యువనాయకుడు, లింగాల ఘనపురం జెడ్పీటీసీ గుడి వంశీదర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమును అందజేశారు

## పంచాయతీ కార్యదర్శి కుటుంబానికి 30 వేల ఆర్థిక సహాయం

**నర్మెట్ట, అక్టోబర్ 6, మనం న్యూస్ :** మండలంలోని ఇప్పలగడ్డ గ్రామపంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కానుగంటి సుఖేష్ 10 రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు తీవ్ర గాయాలైన బాధితున్ని కుటుంబ సభ్యులు యశోద ఆసుపత్రిలో చేర్పించి చికిత్స జరిపిస్తున్నారు కాగా బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించిన ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ రూపాయలు 10000 ఇప్పలగడ్డ సర్పంచ్ నీరటి రాణి సుధాకర్ రూపాయిలు 20000 ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు

## చల్లా వెంటే మేముంటాం... పరకాల హమాలీ సంఘం..



**వరంగల్, అక్టోబర్ 6, మనం ప్రతినిధి :** పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంటే మేముంటామని, వచ్చే ఎన్నికల్లో వారి గెలుపులో భాగస్వాములవుతామని పరకాల హమాలీ సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో వారి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. 60 ఎండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధిని తొమ్మిదేండ్ల కాలంలోనే కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని అన్నారు. బిజెపి మాటలన్నీ బోగస్ మాటలే తప్ప తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. పార్టీలో చేరిన వారిలో హమాలీ సంఘం అధ్యక్షులు బొచ్చు అధాం, కార్యదర్శి ఒంటేరు రాజమొగిలి, ఉపాధ్యక్షులు ఒంటేరు అశోక్, పెండేల రఘుపతి, బొచ్చు సామ్యేల్, కోయెడ మొగిలి, మేకల రాజు, దేగల ఉపేందర్, నల్లెల సుదాకర్, ఒంటెరు మహేందర్, బొచ్చు చరన్, తిక్క భద్రయ్య లతోపాటు 50 మందికి పైగా చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేవూరి విజయ్ పాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు గుండోబోయిన నాగయ్య, నల్లేల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికసంఘం 66వ వార్సికోత్సవాలు జయప్రదం చేయండి

**-రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ**



**కాజీపేట, అక్టోబర్ 6, మనం న్యూస్ :** కల్లుగీత కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం వైష్ణవి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య అధ్యక్షతన గురువారం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకట రమణ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికసంఘం మొదటి రాష్ట్ర మహాసభ 1957 సం. అక్టోబర్ 19,20 తేదిలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని గార్లలో జరిగింది. నేటికి 66 సం.రాలు అయిన సందర్భంగా 2023 అక్టోబర్ 19 నుండి 31 వరకు రాష్ట్ర వ్యాపితంగా వార్సికోత్సవాలు ఘణంగా జరపాలి. ఈనెల 19 వ తేదీన అన్ని గ్రామాలలో సంఘం జండాలు అవిష్కరణలు చేయాలి. 20 వ తేదిన ఉదయం 10 గంటల నుండి సుందరయ్య కళానిలయం హైదరాబాద్ లో రాష్ట్ర ఉత్సవాలు నిర్వహిస్తున్నాము. 21 నుండి 31 వరకు అన్ని జిల్లా కేంద్రాలలో వార్షిక ఉత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర కమిటి పిలుపునిచ్చింది. అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన గీత కార్మికులను కోరారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వివిధ పేర్లతో పిలువబడుతున్న కల్లుగీత కార్మికులను ఒక్కతాటిపైకి తీసుకువచ్చి సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమించాలనే లక్ష్యంతో మొదటి మహాసభ గార్ల లో జరిగింది. అమరులు బొమ్మగాని ధర్మబిక్షం, ఎస్ఆర్ దాట్ల నాయకత్వంలో వేలం పాటల విదానం రద్దు చేయాలని, సొసైటీలు ఏర్పాటు చేయాలని, మహిపూజ్ విధానం రద్దు చేయాలని, చెట్టుపై హక్కు మాకే ఉండాలని, భూస్వాముల ఆగడాలు అరికట్టాలని, వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఎక్స్గ్రేషియా ఇవ్వాలని తదితర డిమాండ్లపై అనేక పోరాటాలు చేసి విజయం సాధించారు. గీత కార్మికులను సంఘటితం చేసేందుకు సంఘం అనేక ఆటుపోటులను ఎదుర్కొన్నది. ఈ కాలంలో ఎక్స్గ్రేషియో పెంపు, వృత్తి పించన్, సభ్యత్వం, గుర్తింపు కార్డులు, వృత్తి పన్ను రద్దు, నీరా పాలసి తదితర డిమాండ్లు సాదించుకున్నాము. వృత్తి ఆధునీకరణ, చెట్ల పెంపకానికి భూమి, సంక్షేమానికి బడ్జెట్లాంటివి సాధించుకోవాల్సి వుంది. అందుకు రాష్ట్ర వ్యాపితంగా ఉన్న గీత కార్మికులందరిని రాజకీయ పార్టీలకతీతంగా సమీకరించేందుకు సంఘం కృషి చేస్తుంది. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ రంగాలలో అభివృద్ధిని సాధించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నాము. మా ఈ సంకల్పానికి మీ తోడ్పాటు అందిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్ట్ చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర సుధాకర్, వల్లాల గంగాధర్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జనగాని బిక్షపతి, వృత్తి సంఘాల హనుమకొండ జిల్లా కన్వీనర్ లింగయ్య, జిల్లా నాయకులు మారగోని రాజు, కోతి సాంబరాజు, బోలికొండ యాదగిరి, రవీందర్, జనగాం సాయికుమార్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు మాచర్ల రమేష్, సట్ల రమేష్, శేఖర్, బుర్ర సురేందర్, జనగాం లక్ష్మీనారాయణ, శతారి చింతరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో సభ విజయవంతం..

**- సభకు హాజరైన అశేశ జనవాహిణికి దన్యవాదాలు..**

**- సభ విజయవంతానికి సహాకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు..**

**- ఇదే ఒరవడితో ముందుకు సాగి తూర్పున గులాబీ జెండా ఎగరేద్దాం ఎమ్మెల్యే నన్నపునేని**



**వరంగల్, అక్టోబర్ 6, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ లో శుక్రవారం జరిగిన సంక్షేమ సభ విజయవంతమైన సందర్భంగా యావత్తు ప్రజానీకానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలిపారు. సభను సక్సెస్ చేసినందుకు ప్రజలకు, అధికారులకు, కార్పోరేటర్లకు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజా ప్రతినిదులకు, ఇంచార్జ్ లకు, డివిజన్ ఇంచార్జ్ లకు, ముఖ్య నాయకత్వానికి, కార్యకర్తలకు, ప్రజలకు, మీడియాకు ప్రతీ ఒక్కరికి దన్యవాదాలు తెలిపారు. అదే విదంగా మంత్రి కేటీఆర్ సమయాభావం వలన సభా ప్రాంగణం లో పథకాలను ప్రారంభించారు కానీ లబ్ధిదారులకు నేరుగా పథకాలను అందించలేకపోయారని తెలుపుకుంటు కేసీఆర్ సంక్షేమ యొక్క లబ్ధిదారులైన బలబత్తుల కర్ణాకర్ కి బిసి బంధు చెక్కు అందించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది రేపటి నుండి నేనే స్వయంగా డివిజన్లలో సమావేశం ఏర్పాటు చేసి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు.

# చల్లా వెంటే మేముంటాం...పరకాల హమాలీ సంఘం



**పరకాల, అక్టోబర్ 6, మనం న్యూస్ :** పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంటే మేముంటామని, వచ్చే ఎన్నికల్లో వారి గెలుపులో భాగస్వాములవుతామని పరకాల హమాలీ సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో వారి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. 60 ఎండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధిని తొమ్మిదేండ్ల కాలంలోనే కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని అన్నారు. బిజెపి మాటలన్నీ బోగస్ మాటలే తప్ప తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. పార్టీలో చేరిన వారిలో.. హమాలీ సంఘం అధ్యక్షులు బొచ్చు అధాం, కార్యదర్శి ఒంటేరు రాజమొగిలి, ఉపాధ్యక్షులు ఒంటేరు అశోక్, పెండేల రఘుపతి, బొచ్చు సామ్యేల్, కోయెడ మొగిలి, మేకల రాజు, దేగల ఉపేందర్, నల్లెల సుదాకర్, ఒంటెరు మహేందర్, బొచ్చు చరన్, తిక్క భద్రయ్యలతో 50 మందికి పైగా చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేవూరి విజయ్ పాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు గుండోబోయిన నాగయ్య, నల్లేల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు భేష్

**-రాష్ట్ర పురపాలక, ఐటీ, పరిశ్రమల, పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు కే తారక రామారావు**

**-వరంగల్ (తూర్పు) నియోజకవర్గ సంక్షేమ సభ**

**-పథకాల అమలులో నియోజక వర్గ పురోగతిని ప్రశంసించిన మంత్రి**

**-వివిధ పథకాల క్రింద 15072 మందికి లబ్ది**



**వరంగల్, అక్టోబర్ 6, మనం ప్రతినిధి :** అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు భేష్ అని రాష్ట్ర పురపాలక, ఐటీ, పరిశ్రమల, పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు కే తారక రామారావు అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా లోని వరంగల్ (తూర్పు) నియోజక వర్గ ఖిల్లా వరంగల్ మైదానంలో.ఏర్పాటు చేసిన సంక్షేమ సభకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధి లో 15,072 మందికి వివిధ సంక్షేమ పథకాల కింద సంక్షేమ ఫలాలు అందించామని, బిఆర్ఎస్ అంటేనే సంక్షేమం అని, పేదవాళ్ల కళ్ళల్లో ఆనందం చూడడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో వినూత్న సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం మాత్రమే ప్రకటించిందని, దివ్యాంగులకు దేశంలో ఏ ప్రభుత్వం ప్రకటించని విధంగా రూ .4,106 పెన్షన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. విప్లవాత్మక పథకాలు, చారిత్రాత్మక కార్యక్రమాలు చేపట్టాలంటే నాయకులలో తెగింపు, తెగువ ఉండాలని, అలాంటి గొప్ప నాయకుడు కేసిఆర్ అని, దేశ స్వాతంత్ర్య అనంతరం 76 ఎండ్లలో ఎవరు ప్రవేశపెట్టని విధంగా విప్లవాత్మక పథకాలు అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిన ఘనత ముఖ్యమంత్రి కి దక్కుతుందని అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 1100 మంది లబ్ధిదారులకు దళిత బంధు అందజేయడం జరుగుతున్నదని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ వివక్ష లేని సమాజాన్ని ఆర్థిక, అసమానతలను తొలగించాలని, దళితులు ఆర్థిక స్వావలంబన కలిగించడానికి ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. మైనారిటీ, బిసి బందుతో పాటు అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న రైతులకు పంట నష్టం పరిహారం అందించడం జరిగిందని, ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే ఆర్థిక భారంతో కూడుకున్నదని తలచి ఆర్థిక భారంతో సతమతమవుతున్న పేదింటి కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా వారికి ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందని, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 731 మంది కళ్యాణ లక్ష్మి, 44 మంది షాదీ ముబారక్ లబ్ధిదారులకు లక్ష నూట పదహారు రూపాయలు అందజేయడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల 50 వేల మంది ఆడపిల్లల పెళ్లిళ్లు చేసిన మేనమామగా ముఖ్యమంత్రి కెసిఆర్ చరిత్రలో నిలిచిపోతారని, వరంగల్ (తూర్పు) నియోజక వర్గంలో 2,200 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి పేదవారికి అండగా నిలవడం జరిగిందని, సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నవారికి వారి ఆర్థిక పరిస్థితి అవసరం దృష్ట్యా గృహలక్ష్మి లబ్ధిదారులు 3 వేల మంది లబ్ధిదారులకు ఒక్కో కుటుంబానికి రూ. 3 లక్షల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతున్నదని, నియోజక వర్గం లో 3100 మందికి జీఓఎంఎస్ నెంబర్ 58,59 క్రింద పట్టాలు పంపిణీ చేయడం జరిగింది, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది లబ్ధిదారులకు ఈ పథకం ఆదర్శంగా నిలవడం జరిగిందని అన్నారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం లో.అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో స్థానిక శాసనసభ్యులు విశేష కృషి చేస్తున్నరని మంత్రి శాసన సభ్యులు నరేందర్ ను అభినందించారు. ఈ సందర్భంగా వరంగల్ (తూర్పు) శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గ అభివృద్ధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ సహకారంతో ప్రజా పని చేస్తున్నామన్నారు. ప్రజలు ఆదరించి అభిమానించి ఈ సభను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎంపీలు పసునూరి దయాకర్, మలోతు కవిత, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, డిప్యూటీ మేయర్ రిజ్వానా శమీమ్ మసూద్,అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్లు మౌలానా పాల్గొన్నారు.

## ఓరుగల్లులో సుమారు వెయ్యి కోట్ల

# అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన కేటీఆర్





**వరంగల్, అక్టోబర్ 6, మనం న్యూస్ :** రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖ మాత్యులు కేటి రామారావు శుక్రవారం మహానగర పాలక సంస్థ , ఆర్ అండ్ బి, టీఎస్ ఐఐసి, టీఎస్ ఆర్టీసీ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన సుమారు రూ. వెయ్యి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో 26.13 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 15 ఎమ్మెల్యే సీవీరాజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను, 5 లక్షల తో నిర్మించిన బస్తి దవాఖానను, 60 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన ఎన్ఐటి జంక్షన్ ను, 9 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్, మోడ్రన్ ల్యాండ్రోమార్ట్, స్మార్ట్ లైబ్రరీ లను ప్రారంభించారు.

ఆర్ అండ్ బి ద్వారా పదికోట్ల రూపాయలతో నిర్మించిన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను మంత్రి ప్రారంభించారు. కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో 56 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను, టిఎస్ఐఐసి ద్వారా 100 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న ఐటీ టవర్ పనులకు శంకుస్థాపన చేశారు. మడికొండలో 500 మందికి ఉపాధి కల్పించే క్వాడ్రాంట్ కంపెనీని ఆయన ప్రారంభించారు 83 కోట్ల రూపాయలతో చేపడుతున్న హనుమకొండ టిఎస్ఆర్టిసి బస్ స్టేషన్ పునరుద్ధరణ పనులకు, బల్దియా ఆధ్వర్యంలో 322 కోట్ల రూపాయల వ్యయంతో టియుఎఫ్ఐడిసి, స్మార్ట్ సిటీ, జనరల్ ఫండ్ తదితర నిధులతో చేపట్టనున్న భద్రకాళి బండ్ సస్పెన్షన్ బ్రిడ్జ్, మ్యూజికల్ ఫౌంటెన్, ప్లాంటోరియం పనులకు శంకుస్థాపన చేశారు. ఆర్ అండ్ బి ద్వారా 5 కోట్ల రూపాయలతో నిర్మించే మున్నూరు కాపు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

మంత్రి 2 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన రంగంపేటలోని భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. 5 కోట్ల రూపాయలతో పద్మాక్షి రోడ్ వద్ద నిర్మించిన రజక భవనాన్ని మంత్రి ప్రారంభించారు అక్కడే కోటి రూపాయల వ్యయంతో బల్దియా ఆధ్వర్యంలో చేపట్టనున్న ల్యాండ్రోమార్ట్ పనులకు శంకుస్థాపన చేశారు. ఖిలా వరంగల్ లో జరిగిన సంక్షేమ సభలో మంత్రి 15072 మందికి గృహలక్ష్మి, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, దళిత బంధు, మైనార్టీ, బిసి బందు, డబల్ బెడ్ రుమాలు, తదితర సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. నీటిపారుదల శాఖ ద్వారా 158 కోట్లతో నిర్మిస్తున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను మంత్రి ఈ సందర్భంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎంపీ లు మలోతు కవిత, పసునూరి దయాకర్, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, జెడ్పి చైర్మన్లు డాక్టర్ సుధీరకుమార్, గండ్ర జ్యోతి, పాగాల సంపత్ రెడ్డి, ఎమ్మెల్యే లు నన్నపనేని నరేందర్, అరురి రమేష్, చల్లా ధర్మరెడ్డి, రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ సెక్రెటరీ జయేష్ రంజన్, సిపి ఏవి రంగనాథ్, జిల్లా కలెక్టర్ డాక్టర్లు పి ప్రావీణ్య, సిక్త పట్నాయక్ కుడా చైర్మన్ సుందర్ రాజన్, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, ఉప మేయర్ రిజ్వాన శమిమ్ మసూద్, కార్పొరేటర్లు, రెవిన్యూ, బల్దియా, పబ్లిక్ హెల్త్, ఎన్ పిడిసిఎల్, ఆర్ అండ్ బి సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంతకు ముందు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లో హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానానికి చేరుకున్న మంత్రి కేటీఆర్కు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీమతి సత్యవతి రాథోడ్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, చీఫ్ విప్,

దాస్యం వినయ్భాస్కర్, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, బస్వరాజు సారయ్య, జెడ్పి చైర్మన్లు డాక్టర్ సుధీరకుమార్, ఎమ్మెల్యే లు నన్నపనేని నరేందర్, అరురి రమేష్, చల్లా ధర్మరెడ్డి, సిపి ఏవి రంగనాథ్, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ కుడా చైర్మన్ సుందర్ రాజన్, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజవాన్ బాషా, ప్రజాప్రతినిధులు, జిల్లా పార్టీ నేతలు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు..





# వరంగల్ తూర్పులో నిలిచేది గెలిచేది నన్నపునేని నరేందర్

**మొదటి పేజీ తరువాయి....** అందించడం చాలా గొప్ప విషయం ఇంత గొప్పగా లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే నరేందర్ కు అభినందనలు తెలుపుతూ కేసీఆర్ బిఆర్ఎస్ అంటే సంక్షేమ... ప్రతిపక్షాలు అంటే సంక్షోభం, దేశంలో 4016 పెన్షన్ ఇస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్ 4078 మంది వికలాంగులకు నేడు పెన్షన్ అందించడం జరుగుతుంది, విప్లవాత్మక పథకాలు పెట్టాలి అంటే దమ్ము ఉండాలి కేసీఆర్ నాయకత్వంలో గొప్ప పథకాలు అమలు అవుతున్నాయి 76 ఏండ్లలో దళిత బంధు, రైతు బంధు, ఇతర పథకాలు ఇవ్వాలి అనే ఆలోచన గతపాలకులు ఎందుకు రాలేదు నేడు ఏకకాలంలో 11 వందల దళిత బంధు అందిస్తున్నారు దళిత బంధు తీసుకుంటున్న అందరికి శుభాకాంక్షలు, నరేందర్ పట్టుబట్టి 2200 వందల డబల్ బెడ్ రూమ్ లు నిర్మించాడు నరేందర్ మీ స్వంతింటి కల నిజం చేస్తున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు, మైనారిటీ బంధు, బిసి బంధు, పంట నష్టం ఇలా 930 మందికి నేడు సాయం అందబోతుంది అన్నివర్గాలను ఆదుకుంటున్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి అడబిడ్డలు మేనామామల షాదీముబారక్ కళ్యాణాలక్ష్మి అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు తూర్పు నియోజకవర్గంలో 737 కళ్యాణాలక్ష్మి, 44 షాదీముబారక్ ప్రజలకు అందిస్తున్నారు, ఇప్పటి వరకు13 న్నర లక్షల మందికి పెళ్ళి సాయం అందించడం జరిగింది. ఇళ్ళు కట్టి చూసి పెళ్ళి చేసి చూడు అంటారు డబ్బులు లేక ఇల్లు కట్టుకోలేని 3000 వేల మంది పేదలకు నేడు నియోజకవర్గంలో గృహలక్ష్మీ అందించడం జరుగుతుంది, నేడు నియోజకవర్గంలో 3 వేల మందికి జీఓ 58,59 ద్వారా పట్టాలు అందిస్తున్నామన్నారు.

**కేసీఆర్ అంటేనే సంక్షేమం .........**

పులిని చూసి నక్క వాటా పెట్టుకున్నట్టు కేసీఆర్ ని చూసి కొందరు భయపడుతున్నారు, 6 దశాబ్దాలు పాలించిన నాయకులు కరెంట్ ఎందుకు ఇవ్వలేదు, సంక్షేమ పథకాలు ఎందుకు ప్రవేశ పెట్టలేదు, త్రాగునీరు, సాగునీరు ఎందుకు ఇవ్వలేదు ఎన్నికలు రాగానే ఆగం కావద్దు, నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు అన్న రోజుల నుండి నేను పోతా అనే చందంగా మారింది పరిస్థితి

నేడు నియోజకర్గంలో దేశంలోనే అతిపెద్ద 24 అంతస్తులు హాస్పిటల్ నిర్మిస్తున్నాం, కొందరు ఒక్క ఛాన్స్ అని మాట్లాడుతున్నారు 11 సార్లు ఛాన్స్ ఇచ్చారు అయినా ఏం చేశారు, 73 వేల కోట్లు రైతు బంధు అందించిన గొప్ప నాయకులు కేసీఆర్, తెలంగాణ రాకముందు ఎట్లా ఉంది ఇప్పుడు ఎట్లా ఉంది అనేది మీ కళ్ళముందు ఉంది, తెలంగాణ రాకముందు పెన్షన్ ఎంత ఇప్పుడు ఎంత ? 10 రెట్లు పెన్షన్ పెంచిన నాయకుడు కేసీఆర్, గత పాలకులు రైతులకు 6 గంటల కరెంట్ అన్నారు కనీసం 3 గంటలు కూడా ఇవ్వలేదు వచ్చేది కేసీఆర్. ప్రభుత్వ సహకారంతో నరేందర్ 18 సంఘాలకు నేడు స్థలం అందిస్తున్నారు ఓట్ల కోసం గంగిరెద్దులా నేడు మన ముందుకు వస్తారు అట్లాంటి వాళ్ళను తిరస్కరించండి ఎల్లవేళలా మీతో ఉన్న నరేందర్ ను ఆశీర్వదించండి, కరోనా టైం లో ప్రజలకు ఎంతో సేవ చేసాడు కింది స్థాయి నుండి వచ్చిన నరేందర్ ను గొప్పగా ఆశీర్వదించండి కార్పొరేటర్, మేయర్ అయ్యి ఎమ్మెల్యే అయ్యిండు మళ్ళీ ఎమ్మెల్యేగా ఆశీర్వదించమని ప్రజలను కోరారు.

ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ఒక నిరుపేదను ఇంత గొప్ప అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు పాదాభివందనం ఎన్ని అవమానాలు ఎంత కష్టం వచ్చినా నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలబెట్ట తూర్పు ప్రజలకు సేవ చేయడం నా అదృష్టం

నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీలు ఇలా అన్ని ప్రాంతాలను గొప్పగా మార్చాము వరద ముంపుకు గురైయ్యే ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డక్ట్ నిర్మాణం చేసాము తూర్పు ప్రజలకు సేవ చేయడం నా అదృష్టం భావిస్తున్నారు నాకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి పాదాభివందనం చేస్తున్నానన్నారు. నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరినీ కాపడుకుంటా, నన్ను నమ్మిన 90 శాతం నిరుపేద ప్రజలను తల దించుకునే విధంగా చేయను వారందరీ గౌరవాన్ని పెంచే విధంగా పని చేస్తానన్నారు. పొలిటికల్ లెజెండ్ రాజకీయాల్లో తండ్రికి తగ్గ తనయుడు రామన్న ఆశీర్వాదంతో గొప్పగా అభివృద్ధి చేస్తున్నాం నియోజకవర్గంలో ఉపాది అవకాశానికి కంపెనీలు నెలకొల్పాలి నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి కృషి చేస్తున్నా నియోజకవర్గంలో షాదీఖానతో పాటు అన్ని వర్గాలకు గొప్పగా భవనాలు నిర్మిస్తున్నాం తెలంగాణ తెచ్చుకున్న తరవాత నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేస్తున్నాం

ఎన్ని అవమానాలు ఎంత కష్టం వచ్చినా నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలబెట్టిన. నేడు ఏకకాలంలో 15 వేల మందికి లబ్ది చేకూరుతుంది ఒక నిరుపేద బిడ్డకు అవకాశం కల్పిస్తే నిరుపేదలకు తోడ్పాటును అందించి వారికి బాసటగా నిలిస్తున్న నియోజకవర్గానికి ఏది అడిగితే అది ఇచ్చి అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉన్న మంత్రి కేటీఆర్ కి కృతజ్ఞతలు, నా వ్యక్తిగత స్వార్థం కోసం ఏనాడు అడగను నియోజకవర్గ ప్రజలకోసం పాటుపడతా నన్ను ఆశిర్వదించండి అని ప్రజలను కోరారు.

## కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో

# స్కోపస్ ఇండెక్స్డ్ 5వ అంతర్జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభం











**హసన్‌పర్తి, అక్టోబర్ 6, మనం న్యూస్ :** ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం (ఈసిఈ), కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) వారు కంప్యూటర్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్ (ఐసి3టి-2023) పై 5 వ స్కోపస్ ఇండెక్సింగ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌ను అక్టోబర్ 6-7, 2023 లో నిర్వహిస్తోంది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ స్ప్రింగర్ ఆమోదించిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ (ఐసి) అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి వెల్లడించారు. కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో స్ప్రింగర్ ఆమోదించిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్ బృంద సభ్యులతో కలిసి, ముఖ్య అతిథి, హైదరాబాద్ డిఆర్‌డిఎల్ సైంటిస్ట్-ఎఫ్, ఆకుల నరేష్ చే సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్ లో దీనిని ఘనంగా ప్రారంభించారు. ఐసి3టి-2023 కాన్ఫరెన్స్‌లో భాగంగా, ఈసిఈ విభాగం 2 వ, 3 వ సంవత్సరాల విద్యార్థుల కోసం ఏఐ, మెషిన్ లెర్నింగ్ ఎసెన్షియల్స్ : బ్రిడ్జింగ్ ది గ్యాప్ నుండి ఇంటర్మీడియట్" అనే అంశంపై 2 రోజుల ఆఫ్‌లైన్ వర్క్‌షాప్ ని నిర్వహిస్తోంది. లీడ్ డేటా సైంటిస్ట్, ఫౌండర్, సిఈఓ డాటా విజన్ ఏఐ కంపెనీ, రోహిత్ సనమ్ వెంకట్ విద్యార్థి సంఘంలో సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి సాంకేతిక వర్క్‌షాప్‌లో అతిథిగా చురుకుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ డిఆర్‌డిఎల్ సైంటిస్ట్-ఎఫ్ ఆకుల నరేష్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సుస్థిర అభివృద్ధి కోసం ప్రతి ఇంజినీరింగ్ డొమైన్‌లో మరిన్ని వాణిజ్యపరమైన అప్లికేషన్‌లను కలిగి ఉందని హైలైట్ చేశారు. పరిశోధకులందరూ ఏఐ ఐఓటి మెషిన్ లెర్నింగ్‌ని ఉపయోగించడం ద్వారా వ్యవసాయం, స్మార్ట్ సిటీ, ఆరోగ్య సంరక్షణ, స్థిరత్వంపై దృష్టి పెట్టాలి, ఈ అంతర్జాతీయ సాంకేతిక వేదిక సమాజ ప్రయోజనం కోసం నాణ్యమైన పరిశోధన ప్రచురణలు ఉత్పత్తి చేసే సాంకేతిక పరిజ్ఞాన ఫలితాలను సుసంపన్నం చేస్తుంది, ఇంజినీరింగ్ ఔత్సాహికుల విజయానికి అవగాహన, పరిశోధన, నాణ్యమైన ప్రచురణ కీలకాంశాలు అని ఆయన ముగించారు. ఈ సందర్భంగా గౌరవ అతిథగా హెరియొట్ - వ్యాట్ విశ్వవిద్యాలయం, ఎడిన్ బర్గ్, యుకె ప్రొఫెసర్ మాతిని సెల్వతురై మాట్లాడుతూ సమాజంలోని విభిన్న సమస్యలకు వాస్తవిక పరిష్కారాన్ని అందించడానికి వర్తించే వ్యవస్థ పరిజ్ఞానం, తెలివితేటలు, స్థిరత్వంలో వివిధ ఆవిష్కరణ నమూనాలపై దృష్టి సారించే ఇతివృత్తాన్ని నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా గౌరవ అతిథగా నిట్ వరంగల్ ఈసిఈ విభాగపు ప్రొఫెసర్ అండ్ ఐసి3టి ఎడిటర్, డాక్టర్ టి కిషోర్ కుమార్ "మెషిన్ లెర్నింగ్ బేస్డ్ ఎమోషన్ రికగ్నిషన్ టెక్నిక్స్" అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు. అతను హెల్త్‌కేర్ ఇంజనీరింగ్ డొమైన్‌లో ఏఐ, ఐఓటి ని ఉపయోగించడం ద్వారా ఎమోషన్ డిటెక్షన్‌ను కూడా హైలైట్ చేశారు. అత్యాధునిక టెక్నాలజీల విభాగంలో సబ్జెక్ట్ ఎంపికలో విద్యార్థులు తప్పనిసరిగా ఎంపిక చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణలో స్థిరమైన అభివృద్ధి కోసం పని చేయడానికి పరిశోధన అంతరాలను గుర్తించండి అని సగర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి ఐసి3టి కరెస్పాండింగ్ ఎడిటర్ అండ్ హెడ్ సిఎస్ఈ విభాగం, సిఎంఆర్‌టిసిహెచ్, ప్రొఫెసర్ డా కె సృజన్ రాజు మాట్లాడుతూ పర్యావరణం, పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్న గణన, జ్ఞాన బదిలీ విధానాల విస్తరణ, కంప్యూటర్ సైన్స్ యొక్క వివిధ విభాగాలలో పరిష్కారాలను ఆప్టిమైజ్ చేయడం కోసం కూడా సదస్సు పరిధి విస్తరించబడింది. ఈ సందర్భంగా కాన్ఫరెన్స్ చైర్ అండ్ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ బి రమాదేవి మాట్లాడుతూ 400 పరిశోధనా పత్రాలు వచ్చాయని, అయితే 5 వేదికలలో ప్రదర్శన కోసం 70 నాణ్యమైన పరిశోధనా పత్రాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇట్టి పరిశోధన పత్రాలను 8 ట్రాక్స్ లలో రిసెర్చర్స్ ప్రజెంట్ చేయనున్నారు ఈ పరిశోధనా పత్రాలన్నీ స్ప్రింగర్ ప్రచురణ ద్వారా నెట్‌వర్క్‌లు, సిస్టమ్స్‌లోని లెక్చర్ నోట్స్‌లో ప్రచురించబడతాయి. కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్, కాన్ఫరెన్స్ చైర్, ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి అధ్యక్ష వ్యాఖ్యలు చేశారు. మేము అంతర్జాతీయ సమావేశాల యొక్క అత్యంత వ్యవస్థీకృత, మెరుగైన సంస్కరణ ఈ రెండు రోజుల్లో 17 దేశాల నుంచి 70 నాణ్యమైన సాంకేతిక పరిశోధనా పత్రాలు సమర్పించబడతాయి. అధునాతన సాంకేతిక డొమైన్‌లు, వ్యవస్థాపకత అభివృద్ధిలో విద్యార్థులు చేరి ఆవిష్కరణలను బహిర్గతం చేయాలి, మా ఇన్‌స్టిట్యూట్‌లో నాణ్యత ఒక ముఖ్య లక్షణం, కంప్యూటర్లు, కమ్యూనికేషన్ ఏఐ, ఐఓటి, ఎంఎల్, డేటా సైన్స్ ద్వారా వివరించబడ్డాయి. 200 మంది పైన పరిశోధన ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం కోమల్ రెడ్డి, అకడమిక్ అండ్ రీసెర్చ్ కోఆర్డినేటర్, ప్రొఫెసర్ ఆర్వీ చలం, కాన్ఫరెన్స్ చైర్ అండ్ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ బి రమాదేవి, ప్రోగ్రామ్ చైర్ అండ్ హెడ్, ఈసిఈ విభాగం, డాక్టర్ ఎం రాజు, కో ఆర్డినేటర్స్ డాక్టర్ కె రాముడు, డాక్టర్ కె సౌజన్య, కో ఆర్డినేటర్స్ గా అబ్దుల్ ముఖీమ్ అండ్ సిహెచ్ పవన్ కుమార్, ఈసిఈ విభాగం సీనియర్ ప్రొఫెసర్, డాక్టర్ జి రఘోత్తం రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ హెడ్ పీఎస్‌డీ డాక్టర్ డి. ప్రభాకరాచారి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.